# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 11, జులై 2023 | 8 పేజీలు




## నిర్మల్ జిల్లాను సందర్శించిన
# తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్



కేంద్ర సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ వరుణ్‌రెడ్డి

2 లో..

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగ స్వామ్యంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి సాధించ దానికి చేసే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ వారితో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సోమవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది.

## దిగిరాని టమాట
# ధర



వివరాలు 2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ , ప్రభాతవార్త*

నిత్యావసర కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సామాన్యునికి అందుబాటులోకి రాకుండా రోజు రోజుకి టమాటా ధర పెరుగుతూనే ఉంది. టమాటా అయితే కిలో రూ.150 నుండి 200లకు విక్ర యిస్తున్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన టమాటా పంటకు ధరలు గతంలో లేకపోవడంతో సాగుకోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు ఆందోళన చెంది మార్కెట్లోనే చెత్తలో పారబోసి వెళ్లిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇప్పుడు మార్కెట్లో టమాటాకు ధర ఉన్న దిగుబడులు మాత్రం లేవు. సిరిసిల్ల మార్కెట్లోకి చుట్టుపక్కల గ్రామాలు తంగళపల్లి, మండేపల్లి, అంకు సాపూర్ చిన్న బోనాల రగుడు నుండే కాకు ండా జిల్లా గోపాల పూర్, జక్కా పూర్ నుండి కూడా రైతు లు కూర గాయలు తీసు కొచ్చి విక్ర యిస్తారు

▶▶

## మంచిర్యాల
## కలెక్టరేట్ ముందు ఆదివాసీల
# ధర్నా

2 లో..





- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కి వినతి పత్రం అందజేసిన ఆదివాసీలు
- కొండపేట పోడు భూముల సమస్య వెంటనే పరిష్కరించాలి ..ఎఫ్ఆర్‌సి చైర్మన్ నైతం రమేష్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌సి కమిటీ చైర్మన్ నైతం మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే మా బ్రతుకులు మారుతాయని మాకు అండ దొరుకుతుందని ఆశపడ్డాము, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదివాసీలకు న్యాయం చేస్తామని బహిరంగ సభల్లో మాట్లాడడమే తప్ప తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు అవుతున్నప్పటికి ఆదివాసులు గోడు పట్టించుకోవడం లేదని, కొండపేట గ్రామంలో 64 కుటుంబాలు దాదాపు 250 ఎకరాల భూమి సాగు చేసుకుంటున్నారు. అటవీ అధికారులు ఆ భూమి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరికలు చేస్తున్నారు. ఎఫ్ఆర్‌సికి సంబంధం లేకుండా సంప్రదించకుండానే సర్వే నిర్వహించారు. పట్టాలు వస్తాయన్నారు. కానీ కొండంపేట ఆదివాసుల పోడు భూముల్లో సర్వే జరిగినప్పటికి ఏ ఒక్కరికి కూడా పట్టాలు రాని కారణంగా మనస్థాపనికి గురైనారు. పట్టాలు రాకపోవడానికి ఈ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, గ్రామపంచాయతీ సెక్రటరీ, అటవీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మాకు పోడు పట్టాలు రాలేదని తెలిసొంది. పోడు పట్టాలు రాకుండా ఆపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని మాకు పోడు పట్టాలు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలి.

## ట్రాన్స్‌జెండర్లు
## ప్రభుత్వం అందిస్తున్న
## అవకాశాలను సద్వినియోగం
# చేసుకోవాలి

2లో...

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో 5గురికి గుర్తింపు కార్డుతో పాటు ట్రాన్స్ జెండర్ ధృవపత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తుందని రిజర్వేషన్లు, గుర్తింపు అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మిగతా ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి
# ప్రజావాణి

2 లో..

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. స్వచ్ఛంద పైర సేవా సంస్థ ప్రతినిధి తులా మధుసూధన్ రావు మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖస్తూ అందజేశారు. దండేపల్లి మండలం నంబాల గ్రామానికి చెందిన జి.రమాదేవి తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి అసైన్డ్ ల్యాండ్ అని నమోదు కావడంతో ఇబ్బందులు పడుతున్నానని, సవరించాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు.

# నిర్మల్ జిల్లాను సందర్శించిన తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :**ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి సాధించడానికి చేసే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ వారితో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సోమ వారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్‌వాడీ, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలకు, కేజీబీవీలకు మౌళిక వసతులు ఏర్పాటుపై చర్చించారు. ముందుగా నిర్మల్‌లో నిమ్మ నాయుడు పరిపాలించిన కాలం నాటి చరిత్ర, కట్టడాలకు సంబంధించి ఆనాటి కాల పరిస్థితులని లఘుచిత్ర రూపంలో సందర్శించారు. ఈ సమావేశం అనంతరం నిర్మల్ కొయ్యబొమ్మలు, కేజీబీవీ, నిర్మల్, సోన్ పాఠశాలలను, రామ్ నగర్‌లోని అంగన్‌వాడీ పాఠశాల, జిసిసి కేంద్రం సందర్శించడం



జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ఐజి డైరెక్టర్ అర్చన మాట్లాడుతూ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి కింద వివిధ కార్యక్ర మాలను చేపట్టబోతున్నామని, ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు సంబంధించిన మౌళిక వసతులు అవసరమని గుర్తించడం జరిగిందన్నారు. ఐటిసి కంపెనీ వావ్ హెడ్ ఉమాకాంత్ మాట్లాడుతూ స్వచ్ఛ నిర్మల్ ఏర్పాటు చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పాఠశాలలు అదేవిధంగా ప్రతీ ఇంట్లో తడిపొడి చెత్త వేరువేరు చేసి అదేవిధంగా గ్రామాలు, పట్టణాలు, రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చాలని, మన పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీంధర్‌రెడ్డి, నిర్మల్ మున్సిపల్ కమీషనర్ సివిఎన్ రాజు, డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అంబాజీ, మండల విద్యాధికారి కె.శంకర్, సంజిత, టిఎస్ఐజి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.



సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. స్వచ్ఛంద పైర సేవా సంస్థ ప్రతినిధి తులా మధుసూధన్ రావు మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖస్తూ అందజేశారు. దండేపల్లి మండలం నంబాల గ్రామానికి చెందిన జి.రమాదేవి తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి అసైన్డ్ ల్యాండ్ అని నమోదు కావడంతో ఇబ్బందులు పడుతున్నానని, సవరించాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. మంచిర్యాలకు చెందిన గుడెల్లి సుజాత తాను డిఏ (లైబ్రేరియన్) చదువుకున్నానని, ప్రభుత్వ శాఖలో పరుగు సేవల పద్దతిన పనిచేసిన అనుభవం ఉందని, మహిళ, శిశు సంక్షేమశాఖలో హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ దరఖస్తూ చేసుకున్నాని, ఎలాంటి జీవనోపాధి లేని తనకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి ప్రతినిధులు తమ దరఖాస్తులో దళితబంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి డబ్బులు అందించడంతో పాటు గృహలక్ష్మి, పోడు పట్టాలు, జీవో నెంబర్ 58,59, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ రుణాలతో అర్హులైన దళితులకు న్యాయం చేయాలని కోరారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన మాకు చిన్న ఎర్రయ్య తనకు గ్రామ శివారులో భూమి ఉందని, అనారోగ్య కారణంగా వ్యవసాయం చేయలేకపోయానని, ఈ సమయంలో వేరోకరు తన భూమిలో అక్రమంగా సాగు చేస్తున్నారని, అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. నస్పూర్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన గద్ద శ్రీనివాస్ తాను కారు నడుపుతానని, దళితుడు అయిన తనకు దళిత బంధు పథకంలో ఉపాధి కోరకు అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హైదరాబాద్ పట్టణానికి చెందిన బెల్లంకొండ ప్రభాకర్ రావు తన తండ్రికి కోటపల్లి మండలం దేవులవాడ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమిలో పంపకాలు జరుపగా తన వాటాకు వచ్చిన భూమిని జాయింట్‌గా రెవెన్యూ రికార్డులలో నబొదు చేయడం జరిగిందని, దీనిని సవరించి తన వాటాకు వచ్చిన భూమిని తన పేరిట నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. అక్షెట్టిపేట మండలంన దౌడపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తాను 1998లో గ్రామ శివారులో భూమిని కొనుగోలు చేసి పట్టాపాస్ పుసనతకం కలిగి ఉన్నానని, తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇట్టి భూమిని వేరే వారి పేరిట మార్పు చేశారని ఇట్టి మార్పును రద్దు చేసి తన పేరిట పట్టా మార్చాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన పొడేటి లక్ష్మి తన భర్త విలేకరిగా పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, తన కూతురు, కుమారుడు పోషణ కష్టతరంగా ఉందని, ఏదైనా ఉద్యోగ అవకాశంతో పాటు ప్రభుత్వ పరంగా ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన బొజ్జ నర్సయ్య తన తండ్రికి వారసత్వంగా సంక్రమించిన భూమిని తనతో ఆపటు తన అన్నకు సమాన వాటాను రావలసిన వాటాను తన పేరిట మార్చి ధరణిలో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తూ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్లు ప్రభుత్వం అందిస్తున్న
## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :**జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో 5గురికి గుర్తింపు కార్డుతో పాటు ట్రాన్స్ జెండర్ ధృవపత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తుందని రిజర్వేషన్లు, గుర్తింపు అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మిగతా ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి కే.చిన్నయ్య, జిల్లా బాలల పరిరక్షన అధికారి ఆనంద్, సీనియర్ అసిసెంట్ రఘువీర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సమస్యలు పరిష్కరించాలి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం రోజున నూతన సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అడిషనల్ కలెక్టర్ రాంబాబుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తు వారి సమస్యలను తెలుసుకుంటూ వెంటనే సంబంధిత అధికారులను పిలిచి వీటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వీటిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ హాస్టల్‌కు సంబంధించిన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఇందులో మొత్తం 32 దరఖాస్తులు వివిధ రకాల సమస్యలతో కూడినవి వచ్చాయని కలెక్టర్ తెలిపారు. వాటిపై అధికారులతో మాట్లాడి పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కలెక్టరేట్ ముందు
# ఆదివాసీల ధర్నా

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :**ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌సి కమిటీ చైర్మన్ నైతం



మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే మా బ్రతుకులు మారుతాయని మాకు అండ దొరుకుతుందని ఆశపడ్డాము, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదివాసీలకు న్యాయం చేస్తామని బహిరంగ సభల్లో మాట్లాడడమే తప్ప తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు అవుతున్నప్పటికి ఆదివాసులు గోడు పట్టించుకోవడం లేదని, కొండపేట గ్రామంలో 64 కుటుంబాలు దాదాపు 250 ఎకరాల భూమి సాగు చేసుకుంటున్నారు. అటవీ అధికారులు ఆ భూమి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరికలు చేస్తున్నారు. ఎఫ్ఆర్‌సికి సంబంధం లేకుండా సంప్రదించకుండానే సర్వే నిర్వహించారు. పట్టాలు వస్తాయన్నారు. కానీ కొండంపేట ఆదివాసుల పోడు భూముల్లో సర్వే జరిగినప్పటికి ఏ ఒక్కరికి కూడా పట్టాలు రాని కారణంగా మనస్థాపనికి గురైనారు. పట్టాలు రాకపోవడానికి ఈ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, గ్రామపంచాయతీ సెక్రటరీ, అటవీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మాకు పోడు పట్టాలు రాలేదని తెలిసాంది. పోడు పట్టాలు రాకుండా ఆపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని మాకు పోడు పట్టాలు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలి.

# దిగిరాని టమాట ధర

*ఉమ్మడి ఆదిలాబాద్*

**మొదటి పేజి తరువాయి :** నిత్యావసర కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సామాన్యునికి అందుబాటులోకి రాకుండా రోజు రోజుకి టమాటా ధర పెరుగుతూనే ఉంది. టమాటా అయితే కిలో రూ.150 నుండి 200లకు విక్రయిస్తున్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన టమాటా పంటకు ధరలు గతంలో లేకపోవడంతో సాగుకోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు ఆందోళన చెంది మార్కెట్లోనే చెత్తలో పారబోసి వెళ్లిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇప్పుడు మార్కెట్లో టమాటాకు ధర ఉన్న దిగుబడులు మాత్రం లేవు. సిరిసిల్ల మార్కెట్లోకి చుట్టుపక్కల గ్రామాలు తంగళపల్లి, మండేపల్లి, అంకుసాపూర్ చిన్న బోనాల రగుడు నుండే కాకుండా సిద్దిపేట జిల్లా గోపాలపూర్, జక్కాపూర్ నుండి కూడా రైతులు కూరగాయలు తీసుకొచ్చి విక్రయిస్తారు

# తెలంగాణ ఆశ్రమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శీతల్కర్ అరవింద్**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శీతల్కర్ అరవింద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం కేంద్రంలో ఉన్నటువంటి తెలంగాణ ఆశ్రమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న బడుగు, బలహీన పేద, విద్యార్థులకు నాసిరకమైన భోజనం అందిస్తున్నారన్నారు. హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆరోగ్యం బాగాలేదని చాలామంది విద్యార్థులు హాస్పిటల్‌కి వెళ్లడం జరిగింది. పాఠశాలకు వెళ్లిన సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం గేటు దగ్గర వచ్చిన విద్యార్థులు హాస్టల్‌లో పెడుతున్న భోజనంలో పురుగులు, రాళ్లు వస్తుఆన్నయని విద్యార్థులు చెబుతున్నారన్నారు. సరైన భోజనం పెట్టలేకనే నాసిరకమైన భోజనం తిని హాస్పిటల్‌కి వెళ్లడం జరిగిందని అన్నారు. ఎవరికైనా సమస్యలు బయట చెబితే హాస్టల్ నుంచి తీసేస్తామని, లేకపోతే మీకు మార్కులు కట్ చేస్తామని విద్యార్థులకు బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల నిలయం కాదు సమస్యలకు నిలయంగా మారిందని విద్యార్థులు చెబుతు న్నారని మండిపడ్డారకు. గిరిజన విద్యార్థులకు విద్యాబుద్దులు నేరఇ్ప వారినఇ అభివృద్ధి చేయాల్సిన గురుకుల పాఠశాలలో వారిని చదువు నుంచి దూరం చేసే పనులు చేస్తున్న ప్రిన్సిపాల్ ప్రతీ రోజు నాన్ వెజ్ అంటే పురుగులు లేని ఆహారం అనేది ఉండనే ఉండదు. మంచినీళ్లు అంటే ఏమిటో వాళ్లకు తెలియదట. మెనూ అనేది ఏమిటో తెలియదు. స్నాక్స్ రికార్డులో ఉంటుంది. ఆచరణలో విద్యార్థులకు స్నాక్స్ అంటే ఏమిటో తెలియదు. గతంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్క రించాలని రరోడ్లమీదకు వచ్చి ధర్నా చేశారు. అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ నిచ్చారు. ఏ సమస్య కూడా పరిష్క రించలేదు ఎవరిమీద కూడా చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా అధికారులు మాత్రం రూవలం కాగితాల ప్రకటనలే చూస్తారు. వారు క్షేత్రస్థాయి పర్యటనలు చేయరు. ఇకనైనా అధికారులు పర్యటన చేసి వాస్తవాలు చూసి గిరిజన పిల్లలు విద్యకు దూరం కాకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐగా కోరు తున్నాం. లేనిపక్షంలో విద్యార్థులతో ధర్నా చేపి స్తామని హెచ్చరించారు. వినతిపత్రం అంద జేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్, ముధోల్ డివిజన్ కార్యదర్శి పరమేశ్ తది తరులు ఉన్నారు.

# తెలంగాణకు హరితహారం లక్ష్యాలను సాధించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావుతో కలిసి జిల్లా అధికారులతో తెలంగాణకు హరితహారం, గ్రామ పంచాయతీ కార్యాలయల భవనాల నిర్మాణ కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి గాను జిల్లాకు 45 లక్షల 21 వేల మొక్కలు లక్ష్యంగా కేటాయించగా ఇప్పటి వరకు 13 లక్షలు మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సింగరేణికి 7లక్షల మొక్కలు నాటడం



మున్సిపాలిటీ పరిధిలో 7లక్షల మొక్కలు ఇంటింటికి అందజేయాలని ప్రతి మొక్క జియో ట్యాగింగ్ చేసి టి.జి.ఎఫ్.ఎం.ఎస్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా ముందస్తుగా గుంతలు తవ్విన అనంతరం మొక్కలు నాటాలని, సాధ్యమైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. ఇంటింటికి పంపిణీ చేసి నాటిన మొక్కల వివరాలతో రిజిస్టర్ నిర్వహిస్తూ ఈ పంచాయతీ పోర్టల్ అందుబాటులోకి వచ్చిన తరువాత నమోదు చేయాలని, అవెన్యూ ప్లాంటెషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షంచాలని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ భాగంగా కమ్యూనిటీ సోక్పిట్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర స్థాయిలో పూర్తి కాబడిన నిర్మాణాల వివరాలపై జూలై 15వ తేదీ తరువాత రాష్ట్ర స్థాయి బృందం ఆగస్టు మొదటి వారంలో కేంద్ర బృందం తనిఖీ చేసే అవకాశం ఉంటుందని, అధికారులు పూర్తి వివరాలతో సిద్దంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 311 గ్రామపంచాయతీలు ఉన్నాయని, 135 గ్రామపంచాయతీలకు భవనాలు కేటాయించడం జరిగిందని, ఇందులో 82 గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, మిగతా వాటి సంబంధిత పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటూన్నమని, ఈ ప్రక్రియ ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, సింగరేణి జియంలు, పరిశ్రమల శాఖ, జియం, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి, సహాయ పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## భాజాపా రాష్ట్ర నూతన అధ్యక్షున్ని కలిసిన పవార్ రామారావు పటేల్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భార తీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు గంగా పురం కిష న్‌రెడ్డిని హైద రాబాద్‌లో సోమవారం భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ముధోల్ భాజాపా నాయకులు పవార్ రామారావు పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన భేటిలో వారు మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ పరిస్థితులను ఆరాతీయడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా దానికి కావాల్సిన పూర్తి సహాయ సహకారాలు నావంతు రాష్ట్ర శాఖ అధ్యక్షునిగా అందిస్తానని తెలిపారు. ఈ భేటిలో వీరితోపాటు మాజీ మున్సిపల్ చైర్మెన్ గంగాధర్, మోహన్‌రెడ్డి, వెంగల్‌రావు, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్‌ను కలిసిన పవార్ రామారావు పాటిల్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భాజాపా రాష్ట్ర నూతన ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మెన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్‌ను భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ సోమవారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు పాటిల్‌తో ఈటెల రాజేంధర్ మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంపై భారతీయ జనతాపార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఈ సందర్భంగా దానికి కావాల్సిన పూర్తి సహాయ సహకారాలు నావంతు అందిస్తానని తెలిపారు. ఈ భేటిలో వీరితోపాటు మాజీ మున్సిపల్ చైర్మెన్ గంగాధర్, మోహన్‌రెడ్డి, వెంగల్‌రావు, చిన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

# పౌష్టికాహారం కోసమే కిచెన్ గార్డెన్స్

*కడెం, ప్రభాతవార్త :*



గిరిజనులు పౌష్టికాహారం తీసుకోవడం కొరకే కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటుచేస్తున్నామని నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని కోలంగూడ ఆదివాసి గిరిజన గ్రామాన్ని కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఇటీవల దత్తత తీసుకోగా సోమవారం కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి కిచెన్ గార్డెన్‌లో నాటిన మొక్కలను పరిశీలించారు. ఆదివాసి గిరిజనులు తమ ఇళ్లలో పెంచుతున్న కిచెన్‌గార్డెన్‌లో కూరగాయలను, పండ్లను తినాలని, మిగిలినవి విక్రయాలు చేపట్టి లబ్ధి పొందాలని సూచించారు. అనంతరం కడెం రామాలయం వద్ద నూతనంగా ఏర్పాటుచేయనున్న సంపద వనం స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి సంపద వనంలో పండ్లు పూలమొక్కలు మాత్రమే నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిఆర్‌డివో పిడి విజయలక్ష్మి, కడెం తహసిల్దార్ చిన్నయ్య, ఎంపివో ఉపేంధర్, మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నాం

# గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలి

*కడెం, ప్రభాతవార్త :*

పంచాయతీ కార్మికుల సమస్య లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు సునా రికారి రాజేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 5వరోజుకు చేరుకుంది. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు రాజేష్ పరామర్శించి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కారఇ్మకుల న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని కోరారు. కారఇ్మకుల చాలీచాలనీ వేతనాలతో కుటుంబాలను పోషించలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విలాస్, పంచాయతీ కార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధ్యానత ఇవ్వాలి

**-హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి**

**-సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన సదస్సు**

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగులు పరిసరాలు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని పై సోమవారం రామకృష్ణాపూర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోక్‌నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల నివారణ పై ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ సురక్షితమైన నీరు, ఆహారం



తీసుకోవాని, దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాదులు, వాటిని నివారన చర్యలు వివరించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని అన్నారు. తరుచుగా శానిటైజర్ వాడడం, దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు కర్చీఫ్ ఉపయోగించడం, తినడానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని అన్నారు. వ్యాధులు సోకితే సొంత వైద్యం మానుకొని వైద్యులను సంప్రదించాలని కోరారు. గుండేపోటు, బిపి, షుగర్‌తో బాధపడే ఉద్యోగులు, వారి కుటుం సభ్యులు క్రమం తప్పకుండా మందులు వాడాల న్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సాయిప్రసాద్, రక్షణ అధికారిని రవి శంకర్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ మెండె వెంకటి, అండర్ మేనేజర్లు రవీందర్, శ్రీనివాస్, ర ఆజు, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్, మెకానికల్ ఇంజనీర్ సుధీర్ రెడ్డి, వెంటిలేషన్ అధికారి జగదీశ్వర్ రావు, సంక్షేమ అధికారి సంతన్, తదితర అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య హైస్కూల్ మెహందీ ఉత్సవం

**-ఆషాడ మాసంలో ఆరోగ్య ప్రదాయిని గోరింటాకు**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని సిసిసి నస్పూర్‌లోని ఆదిత్య ఉన్నత పాఠశాలలో గోరింటాకు ఉత్సవాన్ని ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినిలు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు. వర్షాకాలంలో క్రిమి కీటకాదుల బారిన పడకుండా కాపాడుకోవడానికి అంటు వ్యాధుల నుండి రక్షించుకోవడానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. గోరింటాకు అతివల జీవితంలో ఒక భాగమై వీడని బంధాన్ని పెనవేసుకుందని, ప్రతి శుభకార్యంలో దీనిని ధరించడం వల్ల ఆడపడుచుల అందం రేట్టింపు



అవుతుందని తెలిపారు. ఇది ధరిస్తే అతి ఉష్ణాన్ని తొలగించి స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడుతుందని, శిరోజాలకు సహజమైన కండిషనర్‌గా పని చేస్తుంది. గోరింటాకు వర్ణం వలన చేతులకు కాళ్లకు అందాన్ని ఇచ్చే అలంకార వస్తువుగా వాడబడుతుంది. శాస్త్రీయంగా చూస్తే కూడా అతివల గర్భాశయ దోషాలను తొలగిస్తుంది. స్త్రీలోని స్త్రీత్వపు హార్మోనుల పనితీరు చక్కగా ఉన్నందు వలన దేహం కూడా అందంగా సున్నితంగా ఉంటుంది. అలా ఉండటం చేత పెట్టుకున్న గోరింటాకు మరింత అందంగా పండి కనిపిస్తుంది. ఆ పండటం అనేది ఆ మగువ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం. గోరింటాకు ఎర్రగా పండి, అందంగా ఉన్న అమ్మాయికి



చక్కని భర్త వస్తాడు అని పెద్దలు చెప్పిన నానుడి. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, ఉపాధ్యాయినిలు,పాఠశాల పోషకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన అజ్మీరా శ్యామ్‌నాయక్

**-ఘనంగా సన్మానించిన మహేంద్ర సంఘం నాయకులు**

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలం రేండ్ల గూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇటీవలే జగిత్యాల జిల్లా రవాణ శాఖ పదవీకి స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు అజ్మీరా శ్యామ్ నాయక్‌ను సర్పంచ్ నెమలికొండ ఆశారాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మండల మేదరి కుల సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్యాంనాయక్ మాట్లాడుతూ వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా రేఖా నాయక్‌ను గెలిపించినందుకు అందరికి రుణపడి ఉన్నామని నేను మంచి ఉద్యోగాన్ని స్వచ్ఛందగా వదిలి ప్రజా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో మీ ముందుకు వచ్చారని మా జీవితం ప్రజాసేవకే అంకితం అని మా యావత్ కుటుంబం ప్రజలకు సేవ చేయడానికే ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం నాయకులు చిలువేరు నర్సయ్య, పర్ల కనకయ్య, పిల్లి మల్లయ్య, కోడిజుట్టు రాజన్న, సంధ కృష్ణ, నగురు నరేష్, వెంకటేష్, భీమరాజు, రవి, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



# ఈనెల 12న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యా సంస్థల బంద్‌ని జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్ రూరల్,(ప్రభాతవార్త :



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జూలై 12న రాష్ట్ర వ్యాప్తకంగా చేపట్టే విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రవీందర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని , కేసిటు పీజీ ఉచిత విద్యను గాలికి వదిలేసిందని ఆరోపించారు. పిల్లలు తక్కువ ఉన్నారన్న నేపంతో ప్రభుత్వ పాఠశాలలను మూసేసి ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా సంస్థలకు విచ్చలవిడగా అనుమతులిస్తూ ప్రభుత్వం విద్యా రంగాన్ని నర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే విద్యా సంస్థల బంద్‌కు జిల్లా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షులు రమేష్, జిల్లా నాయకులు హరిశ్చంద్ర ప్రసాద్, శ్రీకాంత్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా నాయకులు అయ్యుబ్‌ఖాన్, గణేష్, జిల్లా ఉపాధ్యాక్షులు జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకునే అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది

మందమర్రి, ప్రభాతవార్త

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ బ్యూటీషియన్, మగ్గం వర్క్స్ మొదలైన కోర్సులను సింగరేణి సంస్థ మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో గల సేవాసమితి సెంటర్‌లో నేర్పించడం జరుగుతుందని ఒక ప్రకటన తెలియజేశారు. ఈ కోర్సుల కాలపరిమితి మూడు నెలలు ఉంటుందని ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవలసిన వారు సింగరేణి ఉద్యోగుల పిల్లలు వారి భార్య, మాజీ కార్మికుల పిల్లలు వారి భార్య, భూ నిర్వాసితులు, మందమర్రి ఏరియాలోని కేకే.సిపి ప్రాజెక్ట్, ఆర్కే.ఓసిపి ప్రాజెక్ట్ రామకృష్ణాపూర్, శ్రావణ్ పల్లి ఓసిపి ప్రాజెక్ట్ చుట్టు ప్రక్కల గ్రామల మహిళలలు శిక్షణ కొరనకు దరఖాస్తూ చేసుకోవాల్సిందిగా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ దరఖాస్తు ఫారములు జియం ఆఫీసులోని పర్సనల్ డిపార్టమెంట్ సింగరేణి సేవా సమితిలో లభించునని తెలిపారు. దరఖాస్తు చేసుకోనుటకు చివరి తేదీ 20.07.2023 పై తెలిపిన వివరములు కొరకు సంప్రదించవలసిన సెల్ నెంబర్లు 7032875875, 9703279787.

## కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో రజత పథకం అందుకున్న చంద్రవెల్లి వాసి రాచకొండ సంజీవ్

బెల్లంపల్లి, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు రాసకొండ సంజీవ్ జూలై 1 నుండి 5 వరకు పంజాబ్ జలంధర్ నిర్వహించినటువంటి వాకో ఇండియ జాతీయ సీనియర్స్ మాస్టర్స్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని సత్తాచాటి రజత పథకం సాధించడం జరిగింది. ఇందుకుగాను తెలంగాణ కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు సెక్రటరి మంచిర్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు అభినందించడం జరిగింది.

## లాభాల వాటలో 35 శాతం చెల్లించాలి

**-ఐఎన్‌టియుసి డిమాండ్**

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియూసి జనరలన సెక్రటరీ కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ మూసివేసే పరిస్థితి నుండి దేశంలోనే అగ్రగామి సంస్థల సరసాన నిలబెట్టడంలో కార్మికులు వారి రక్తాన్ని చెమటగా మార్చి లాభాలు బాట పట్టించి నవరత్న కంపెనీలకు ధీటుగా సింగరేణి సంస్థను నిలబెట్టిన కార్మిక సోదరులందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ 2022-23 సంవత్సరానికి గాను కంపెనీ సాధించిన లాభాలలో 35 శాతం చెల్లించాలని తెలంగాణ కంపెనీ సాధించిన లాభాలలో 35 శాతం చెల్లించాలని తెలంగాణ ముఖ్యమంత్రి సంస్థ సీఎన్ఎండి శ్రీధర్ ఆగస్టు నెల ఆఖరి వరకు చెల్లించాలని ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో లేఖ రాయడం జరిగిందని అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించవలసిన 1800 కోట్లను వెంటనే చెల్లించాలని సింగరేణి డబ్బులను తెలంగాణ ప్రభుత్వం వాడుకోవడం వలన కొత్త బొగ్గు బావులను తవ్వాకానికి సింగరేణి దగ్గర డబుబ్లఉ లేవని అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించవలసిన కరెంట్ బిల్లులు చెల్లించాలని సంస్థ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిన కార్మికులకు 35 శాతం లాభాలు వాట ఇవ్వని ఎడల ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ సెక్రటరీ పానుగంటి వెంకటస్వామి, కేకే ఫిట్ సెక్రటరీ భీమారవపు సదయ్య, శాంతిఖని ఫిట్ సెక్రటరీ శివకుమార్, మొదలైన వారు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు నెరవేర్చాలి

### ... జిల్లా సీఐటియూ డిమాండ్



*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చిన సందర్భంలో ఇక్కడ మధ్యాహ్న భోజన కార్మికులతో సమస్యలు తీర్చాలని నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 2022 మార్చి బడ్జెట్ సమావేశాల సందర్భంగా వెతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటి నుండి ఏరియర్స్‌తో సహా జీవో నెం. 8 ప్రకారం చెల్లించాలని, కొత్త మెనూ సవరించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అక్షయపాత్ర సంస్థకు అప్పజెప్పడానికి విరమించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా 54,201 మంది 25 వేల పాఠశాలలో, 24 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్మికులు భోజనం వండి పెడుతున్నారు. పెరిగిన ధరలతో పోల్చిఇతే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదు. 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 2 వేలు అదనంగా పెంచుతున్నట్లు ప్రకటించారు. ఏరియర్స్‌తో సహాయ చెల్లించానలి అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఎలాంటి స్పందన లేదని పైగా మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్ర సంస్థలాంటి వాటికప్పచెప్పాలని ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా ఉపాధ్యాక్షులు ముంజం ఆనంద్‌కుమార్, మధ్యాహ్న భోజన కార్మికులు అధ్యక్ష, కార్యదర్శులు జయమ్మ, సత్తమ్మ, గంగామణి, లక్ష్మి, తనూజ, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ బాలికల పాఠశాలను సదర్శించిన బీజేపి నాయకులు

*సిర్పూర్ (టి),ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బీజేపి పార్టీ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ గత నెల రోజులుగా జిసిసి మరియు కాంట్రాక్టర్లను వంట సరుకుల బిల్లులు చెల్లించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని తెలిపారు. అందుకే నెల రోజులుగా ఈ ఆశ్రమ పాఠశాలలన్నీ మూతపడి ఉన్నాయని తెలిపారు. బంగారు తెలంగాణలో కనీసం గిరిజన బాలికలకు అన్నం పెట్టలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని, అందుకే ఆశ్రమ పాఠశాలలు తెరుచుకోలేదని అన్నారు. ఇటువంటి పరిస్థితికి కారణం కేవలం బంగారు కుటుంబం యొక్క పాలనే కారణం అని విమర్శించారు. వెనువెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలలో బిల్లులు చెల్లించి



విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, మండల అధ్యక్షులు ఎల్ములే శంకర్, ఓబీసి మోర్చా నాయకులు గోలెం వెంకటేష్, దివాకర్, శ్యామ్‌రావు, మహేష్,ప్రశాంత్, గణపతి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో మహంకాళీ మాతకు ప్రత్యేక పూజలు

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*

ఆషాడ మాసం సందర్భంగా కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న దేవాలయంలో మహంకాళీ మాతక సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మహంకాళీ మాతను వివిధ రకాల కూరగాయలతో శాంకభరీ మాతగా ప్రత్యేకంగా అలంకరించారు. పాడి పంటలు సంవృద్ధిగా ఉండాలని వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో శాంభరీ మాతను జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సతీమణి కోనేరు రుక్మిణి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యురాలు మామిడాత మమత, శివ ప్రసాద్, రాష్ట్ర గౌడ్ మహిళా సంఘం అధ్యక్షురాలు నీరజ, కార్యదర్శి అరుణగౌడ్, చెలిమెల ప్రశాంత్,



దంపతులు, కమంపాటి సతీష్ దంపతులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సబ్సీడి కంది విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ... ఏఈఓ సృజన

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*

నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎం) ద్వారా వందశాతం సబ్సీడిపై ప్రభుత్వం మంజూరు చేసిన కంది విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ సృజన అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని వంజరి రైతు వేదికలో కందుల బ్యాగులను రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ మండలంలోని అంకుసాపూర్ గ్రామానికి చెందిన 15 మంది రైతులకు వందశాతం సబ్సీడిపై కంది విత్తనాలు పంపిణి చేయడం జరిగిందని, విత్తనాలు తీసుకున్న రైతులు పంట సాగు చేసి పంట నమోదు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి పంట పొలంలో విత్తనాలు నాటి లబ్ది పొందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గుర్లె వెంకటి, గౌత్రే మెంగాజి, మోర్లె అన్నారావు, ఆదే దామోదర్, బామినే విలాస్, టాక్రె పుంజుమెర, టాక్రె పెంటయ్య, గౌత్రే తారాబాయి, గౌత్రే పుల్లబాయి, తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహకారంతో విద్యార్థులకు కార్పోరేట్ వసతులు

*మాడ్గులపల్లి, జులై 10 ప్రభాతవార్త*

దాతల సహాయ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి వసతులు కల్పించడం అభినందనీయమని జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్ అలీ అన్నారు. సోమవారం మండలంలోని అగా మోత్కూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల కుసిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో 110మంది విద్యార్థులకు 35వేల రూపాయలు విలువగల బూట్లు, సాక్సులు అందించగా మండల విద్యాధికారి బాలాజీనాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రెండు జతల యూనిఫాం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన పౌష్టిక మధ్యాహ్న భోజనంతోపాటు కార్పోరేట్ స్థాయి వసతులతో మన ఊరు మన బడి కింద ఆధునీకరించి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల నోడల్ అధికారి భూక్య లక్ష్మణ్ నాయక్, గ్రామపంచాయితీ సర్పంచ్ ఆగా అబ్జాల్ ప్రధానోపాధ్యాయులు కుపిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ మాధవి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆగా మహబూబ్ అలీ, వెంకటయ్య, రాజేశ్వర్‌రెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## కార్మికులకు సంఘీభావం తెలిపిన పాల్వాయి హరీష్‌బాబు

*సిర్పూర్ (టి),ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని ధర్నా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు మరియు మధ్యాహ్న భోజ పథకం కార్మికులు బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్వాయి హరీష్‌బాబు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్మికుల న్యాయమైన డిమాండ్‌ల విషయంలో కేసిఆర్ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ నిర్మాస్తానని చెప్పి మహిళలను, కార్మికులను మోసం చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, మండల అధ్యక్షులు ఎల్ములే శంకర్, బీజేపి మోర్చా అధ్యక్షుడు గోలెం వెంకటేష్, దందెర దివాకర్, కిర్మరే శ్యామ్‌రావు, రాచర్ల మహేష్, దుర్గం ప్రశాంత్, అన్నం గణతి, మడే సుధాకర్, అమీన్ పాషా, రూప కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న మెడికల్ ఆఫీసర్స్‌ల నియామకానికి కౌన్సిలింగ్

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ కింద కాంట్రాక్టు/ఒప్పందం ప్రతిపాదికన మెడికల్ ఆఫీసర్స్ (బిఏఎంఎస్), (బియుఎంఎస్) నియామకానికి 1.3 నిష్పత్తిన కౌన్సిలింగ్ జాబితాను ఎంపిక చేసి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధకిఆరి కార్యాలయ నోటీసు బోర్డుపైతో పాటు సంబంధి వెబ్‌సైట్‌లో పొందపర్చినట్లు డీఎంహెచ్ఓ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబితాలో అభ్యర్థులు తమ దృవపత్రాలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

## కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మీక తనిఖీ చేసిన ఎంపీపీ

*వాంకిడి ,ప్రభాతవార్త :*



వాంకిడి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని సోమవారం ఎంపీపీ ముండే విమలాబాయి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదో అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు వాంకిడి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలియ చేయాలని అడగగా 8వ తరగతి విద్యార్థినిలు వాళ్ల తరగతి గదిలో పై కప్పు నుండి వర్షపునీరు వస్తుందని చాలా ఇబ్బంది ఉందని తెలుపగా వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం భోజనశాలకి వెళ్లి వంటలను పరిశీలించి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యరకమంలో వాంకిడి ఎంపిపి ముండే విమలాబాయితో పాటు కోమటిగూడ సర్పంచ్ మంగళ, సామెల సర్పంచ్ ఆదే మరుతి, తదితరులు ఉన్నారు.

# గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### ఐటిడిఏ పీఓ అంకిత్

**ఏటూర్‌నాగారం, జూలై 10, ప్రభాతవార్త:**
గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఐటిడిఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో గిరినుల నుండి పలు వినతులను పీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఏటూర్‌నాగారం మండలంలోని స్పోర్ట్స్ స్కూల్ మరియు కళాశాల చుట్టూ కాంఫౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని మరియు కన్నాయిగూడెం మండలంలో గిరి వికాసం పథకం ద్వారా 19 బోర్లు వేశారని, వాటికి విద్యుత్ లైను మరియు కరెంటు మోటార్లు ఇప్పించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం బాబు వినతిపత్రం అందజేశారు. హెల్త్ సెంటర్‌కు సీసీ రోడ్డు, ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ



గోడ నిర్మాణాలకు నిధులుమంజూరు చేయాలంటూ తాడ్వాయి మండల , కాటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పులి నర్సయ్య గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఐటిడీఏ వైటీసీ నందు తాత్కాలిక నైట్ వాచ్‌మెన్ ఉద్యోగం ఇప్పించాలంటూ ఏటూర్‌నాగారం గ్రామానికి చెందని వావిలాల నర్సింహారావు దరఖాస్తు చేసుకున్నారు. వాడగూడెం పరిధిలోకి ఇసుక క్వారీలకు పర్మిషన్లు వచ్చాయని ఆ గ్రామంలో పె సా గ్రామ సభ నిర్వహించాలని వాడగూడెం సొసైటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. పీహెచ్‌సి నందు ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టు ఇప్పించాలని వెంకటాపురం మండలానికి చెందిన సాయి లక్ష్మి వినతిప్రతం అందజేశారు. అలాగే పలువురు గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని పీవోకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ వసంతరావు, డీడి పోచం, టిడబ్ల్యూ ఇఇ హేమలత, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, ఎ స్ఓ రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గర్ల్స్‌హాస్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి



**నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త**
నర్సంపేట డివిజన్ కేంద్రంలో చెన్నారావుపేట మండలంలో కొత్తగా ఏర్పాటు అయిన సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని నర్సంపేట ఆర్డివోకి వినతిపత్రాన్ని ఏఐఎఫ్‌డిఎస్ నాయకులు అందించారు. అనంతరం ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ దుగ్గొండి మండలానికి చెందిన సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లోఎక్కడ సరైన వసతులు లేక ప్రజాప్రతినిధులు కమిషనర్లకు కక్కుర్తిపడి చెన్నారావుపేట మండలంలో పాటుబడ్డ ప్రైవేట్ భవనంలో పాములతేళ్లు రాత్రులు గబ్బిలాలతో హాస్టల్ మధ్యలోనే చెత్త కుప్పల తోటి విద్యార్థులు భయభ్రంతులకు గురవుతున్నారు. అలాగే హాస్టల్లో కరెంట్ సౌకర్యం, సిసి రోడ్డు లేకపోవడం ఓపెన్ డ్రైనేజీతో కనీసం పిల్లలు తినలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. తక్షణమే ఆర్డివో స్పందించి ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని అలాగే సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌కు కొత్త భవనాలు ఏర్పాటు చేయాలని ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్, అజయ్, నరేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త**
విశ్వవాణి పబ్లిక్ స్కూల్‌లో 2003-2004 ఎస్సెస్సీ విద్యార్థుల అపురూప కలయిక నర్సంపేట పట్టణంలో విశ్వవాణి పబ్లిక్ స్కూల్లో 20 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి పసురకొండ కొమ్మాలు సతీమణి శ్రీమతి సరోజన ముఖ్య అతిథులుగా విచ్చేయగా పాఠశాల ఉపాధ్యాయులు గుంటి వీరప్రకాష్ అద్యక్షత వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆ రోజులలో పాఠశాల పాఠశాలతో ఉపాధ్యాయులతో మరియు స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులలో చాలా మంది డాక్టర్, కానిస్టేబుల్, రిజిస్టర్ ఆఫీసులు జూనియర్ అసిస్టెంట్, సివిల్ సప్లైలో, ఉపాధ్యాయులు స్థిరపడడం చూసిన ఉపాధ్యాయుల బృందం సమాజానికి మంచి పౌరులను అందించామని గర్వపడ్డారు.

## నేతకానిలు రాజకీయంగా, ఆర్థికగా ఎదగాలి

### జాతీయ కన్వీనర్ శ్రీనివాస్



**ఏటూర్‌నాగారం, జూలై 10, ప్రభాతవార్త:**
నేతకానిలు రాజకీయంగా, ఆర్థికంగా మరియు విద్యా , ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందాలని జాతీయ నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం మరియు జాతీయ ఎస్టీ, ఎ సీ్స, బీసీ మైనార్టీ సెల్ కన్వీనర్ గోమాత శ్రీనివాస్ అన్నారు స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాలులో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు ఏస్కూరి రాజమల్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 15 లక్షల పై చిలుకు జనాభా కలిగిన మనం ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేతనాకి మహర్ సామాజిక వర్గం జాతీయ కో ఆర్డినేషన్ కమిటీలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. అనంతరం నేతకాని మహర్ ఇంటలెచ్యువల్స్ ఫోరం కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్టు లక్ష్మీనారాయణను నియమించారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ నేత, సభ్యులు లక్ష్మీనారాయణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జువ్వాజి తిరుపతి, దుర్గం యల్లయ్య, రత్నం ప్రదీప్, లక్ష్మణ్, మల్లేష్,, నారాయణ, సునారికాని బక్కయ్య, కాంతారావు, రాంబాబు, లక్ష్మీ కాంత్, నర్సింహారావు, నాగరాజు, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతానికి గురై దుక్కిటెద్దు మృతి



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
మండలంలోని తు పాకులగూడెం గ్రామం లో పిరిల కుటుంబరావుకి చెందిన దుక్కిటెద్దు విద్యుత్ ఘతానికి గురై మరణించడం జరిగింది. బాధితుడు కుటుంబ రావు వివరాల ప్రకారం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలనే ఎద్దు విద్యుత్ ఘాతనికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్తు సరిగా లేదనందున వరషం పడినపుడు అటువైపు వెళ్లినపుడు షాక్ వచ్చేదని, దీని వలన పక్కనే ఉన్న పెన్సింగ్ వైరు కూడా ఇటీవల కురిసిన వర్షాలకు కరెంట్ సప్లయ్ జరగడం అయిందని అన్నారు. ఈ విషయం సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. అలాగే తనకు న్యాయం చేయాలని అన్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు



**వెంకటాపురం(నూగూరు), జూలై10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మరికాల పంచాయతీ పరిధిలోని రామకృష్ణపురంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అద్వర్యంలో సోమవారంనాడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని రక్తదానం చేయడం ద్వారా ప్రమదకర పరిస్దితుల్లో ఉన్న వారికి సాయం అందించినవారు అవుతారు అన్నారు గ్రామీణప్రాంతం అయిన అందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరంను విజయవంతం చేశారు అన్నారు ఈకార్యక్రమంలో సర్పంచ్ అట్టం సత్యవతి, బాలసాని శ్రీను, గుండేటి అశోక్, బల్లె శ్రీను, చిడెం సాయి ప్రకాష్, బోల్లె రాజు, బట్టి విజయ్, సర్వేశ్వరావు, వంశీ తదితరులు పాల్గోన్నారు.

## అర్హులకు హక్కుపత్రాలు అందించాలి



**వెంకటాపురం (నూగూరు), జూలై10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పోడు సాగు చేసుకుంటున్న అర్హులకు హక్కుపత్రాలు అందించాలని డిమాండ్ చేస్తు ఆదివాసీ నవ నిర్మాణసేన అద్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు అనం తరం తాహశీల్దార్ కార్యలయంంలో, అటవీ శాఖ కార్యలయంలో వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కోర్సా నర్సింహామూర్తి ఏఎన్‌ఎస్ అద్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సాగులో ఉన్న ప్రతిఒక్కరికి సాగుపత్రాలు అందిస్తాం అని హామీ ఇచ్చిన కేసీఆర్ విస్మరించారని కోందరికే హక్కుపత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు అని వేలల్లో ధరఖాస్తులు వస్తే పదుల సంఖ్యలో పట్టాలు ఇచ్చి ప్రచారం మాత్రం చేసుకుంటున్నారు అని పోడుపట్టాల విషయంలో ములుగుజిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని పోడుభూముల విషయంలో పెసా చట్టాన్ని తుంగలోతోక్కారు అని దీనికి ప్రజాప్రతినిధులు సమాదానం చెప్పాలన్నారు ఈకార్యక్రమంలో పోలెబోయిన భార్గవ్, మహేష్, కిరణ్, అట్టం లక్ష్మయ్య తదితరులు పాల్గోన్నారు.

## 5వ రోజుకు చేరిన పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

**చిట్యాల, జూలై 10, ప్రభాతవార్త**
పారిశుద్ధ్య కార్మికులను రెగ్యూలర్ చేయాలని, రూ.19,500గౌరవ వేతనం చెల్లించాలని, పిఎఫ్, ఈఎఫ్ఐ ప్రమాద భీమా చెల్లించాలని డిమాండ్ చేస్తూ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి ఐదవ రోజుకు చేరింది. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డికి పారిశుద్ధ్య కార్మికులు వినతి పత్రాన్ని అందజేసి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. కార్యక్రమంలో నాయకులు మేదరి రాజేందర్, జిల్లెల కుమార్, అంకం సదానందం, గోల్కొండ మొగిలి, ఎనగందుల సంపత్, నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# పంట పొలాల్లో పల్టీ కొట్టిన కారు

**–రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు**

**నల్లబెల్లి, జులై 10, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు రహదారి మూల మలుపు సమీపంలో పంట పొలాల్లో కారు పల్టీ కొట్టడంతో నలుగురికి గాయాలైన సంఘటన నల్లబెల్లి మండల కేంద్రం సమీపంలోని మద్దెల వాగు బ్రిడ్జివద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని రుద్రగూడెం తండాకు చెందిన భూక్య శ్రీను, గుగులోతు రాజు, బోడ నరేష్, భూక్య అజీత్‌లు వారి గ్రామం నుండి మండల కేంద్రానికి వ్యక్తిగత పనులపై తమ కారులో వస్తుండగా నల్లబెల్లి మండల కేంద్రం సమీపంలోని మద్దెల వాగు బ్రిడ్జికి ఆనుకొని ఉన్న మూల మలుపు వద్ద కారు దూసుకువెళ్లి పంట పొలాల్లో పల్టీ కొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ దూలం మంజుల హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించడంతో పాటు 108 వాహనానికి సమాచారం అందించారు. స్థానికులు, పోలీసుల సహాయంతో క్షతగాత్రులను ఆ వాహనం ద్వారా నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. గాయాలైన నలుగురి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

**తహసీల్దార్‌ను అభినందించిన మండల ప్రజలు..**



రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనను తెలుసుకున్న తహసీల్దార్ దూలం మంజుల ప్రమాదం జరిగిన ప్రదేశానికి హుటాహుటిన వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి క్షతగాత్రులను పోలీసులు స్థానికుల ద్వారా తరలించడంతో తహసీల్దార్ మంజులను మండల ప్రజలు అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**దుగ్గొండి, జులై 10, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ కార్మికులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం నాటికి నిరవదిక సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గత ఐదు రోజుల నుండి నిరవదిక సమ్మె చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. చాలిచాలని వేతనాలతో గ్రామ పంచాయతీలో వెట్టి చాకిరి చేస్తున్నా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలన్నారు. ఈ సంఘీభావంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, రామారావు, సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, రత్నాకర్‌రెడ్డి, కొలిపాక బుచ్చయ్య, కొమ్మ లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. సమ్మెలో గాదెం రాజాలు, ముస్కు రాజు, బిక్షపతి, పుట్టపాక రాజేందర్, గంగాడి అశోక్‌రెడ్డి, కృష్ణమూర్తి, రవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుల్లో పోటీపడాలి



**చెన్నారావుపేట, జులై 10, ప్రభాతవార్త**

పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు చదువుల్లో పోటీ పడాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మాలోతు సారయ్య అన్నారు. స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకులాన్ని సోమవారం సందర్శించారు. గురుకులంలో ఎలాంటి వసతులు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులపై ఆసక్తి పెంచేందుకు పఠనోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే నేటి నుండి ఈ నెల 15 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఒక పిరియేడ్ గ్రంథాలయానికి కేటాయించాలన్నారు. వీటి ద్వారా విద్యార్థుల్లో మరింత పరిజ్ఞానం లభిస్తుందన్నారు. అలాగే మెను ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందివ్వాలన్నారు. చదువులతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం, ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయులు సరస్వతి, తేజస్విని, సంధ్య, శాహిని, స్వప్న, సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి




**ప్రభాతవార్త– హన్మకొండ:**

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐసిడిఎస్‌కు బడ్జెట్ బలోపేతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం నిరసన పాదయాత్ర చేపట్టడం జరిగింది. 10 కిలో మీటర్ల పాదయాత్రలో భాగంగా హసన్‌పర్తి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు అంగన్వాడీ ఉద్యోగుల నల్ల చీరలు నల్ల జాకెట్ల యూనియన్ ఫారంతో పాదయాత్ర చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిందాబాద్ జీతాలు పెంచాలని ఐసిడీఎస్‌ను బలోపేతం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట గంట పాటు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగ్వాడీ యూనియన్ జిల్లా గౌరవధ్యక్షులు రాగుల రమేష్, మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ యూనియన్ సిఐటియు అధ్యక్షులు ఎన్ శోభారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రమాదేవి, ప్రధాన కార్యదర్శి పూజారి రమాదేవి, వైస్ ప్రెసిడెంట్ పి.శోభారాణి, యూ.రాజేశ్వరి, సహాయ కార్యదర్శి బుర్ర శశిరేఖ, సురాశి నిర్మల కే.జమున ఎర్రోళ్ల సరోజన స్వరూప, కోశాధికారి కే.కరుణ, నాయకులు, బి. విజయ, స్వరూపారాణి, శ్రీలత, లక్ష్మి, అన్నపూర్ణ, కౌసల్యలతో పాటు వందలాది మంది అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచరాయి భూముల పట్టాలను ఎస్సీలకు ప్రభుత్వం అందించాలి

**నల్లబెల్లి, జులై 10, ప్రభాతవార్త**

అటవీ హక్కుల చట్టం అనుగుణంగా పోడు భూముల పట్టాలు గిరిజనులకు అందించిన ప్రభుత్వం అదేతరహాలో గ్రామాలలో ఉన్న పంచరాయి ప్రభుత్వ భూములకు ఎస్సీ వర్గీయులకు అనుమతించేవిధంగా ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సివిల్ సప్లయ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు అడ్డ రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు, ఇంకా దుర్భరమైన జీవితం కొనసాగిస్తున్నారని అలాంటి వెనుకబడిన కులలకు సంబందించిన నిరుపేదలకు అటవీ ప్రాంతంలో గిరిజనులకు ప్రభుత్వం అందించిన హకుపత్రాల తరహాలో గ్రామాలలోని నిరుపేదలైన ఎస్సీలకు సైతం అదే తరహాలో పంచరాయి ప్రభుత్వ భూములపై హక్కు కల్పించి వారికి ఆర్థిక చేయూతనందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. పోడు భూములు, పంచరాయి భూములు, ఎస్సీ, ఎస్టీల భూములే అని నాడు అత్యున్నత న్యాయస్థానం సుప్రిం కోర్టు తేల్చి చెప్పిన విషయం విధితమే అన్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పంచరాయి ప్రభుత్వ భూములపై దృష్టి పెట్టి నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలకు అనుభవించే హక్కు పత్రాన్ని అందించి వారికి చేయూతనివ్వాలని అడ్డరాజు కోరారు.

## గుండెపోటుతో వేతన కార్యదర్శి రాజయ్య మృతి

**దుగ్గొండి, జులై 10, ప్రభాతవార్త**



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ములుక రాజయ్య గుండెపోటుతో వేతన కార్యదర్శి సోమవారం మృతిచెందారు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన ములుక రాజయ్య(55) అనే వ్యక్తి మృతిచెందాడు. చాతిలో నొప్పి రావడంతో ప్రైవేటు ఆసుపత్రికి తరళించారు. ఉన్నతమైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌కు తరళిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతునికి భార్య ఓ కుమారుడు, కూతురు ఉన్నారన్నారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వేతన కార్యదర్శి ములుక రాజయ్య మృతిచెందడంతో గ్రామంలో విశాదచాయలు అలుముకున్నాయి.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట. జులై 10, ప్రభాతవార్త**



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై,వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు,అసభ్యకర పోస్టులు పెట్టిన అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి అన్నారు. సోమవారం నర్సంపేట పోలీస్ స్టేషన్లో సిఐ పులి రమేష్ మరియు ఎస్ఐ బొజ్జ రవీందర్‌కు ఫిర్యాదు చేసిన జనసేన నేతలు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై వైఎస్సార్ సీపీ నాయకులు,వారి అనుబంధ కార్యకర్తల అసభ్యకర పోస్టులు జనసేన కార్యకర్తల మరియు అభిమానుల మనోభావాలను దెబ్బతీస్తూ కోపాద్రిక్తులకు గురి చేస్తున్నాయి.మా అధినేతపై వ్యక్తిగత విమర్శల దాడి ఇలాగే కొనసాగితే రెండు తెలుగు రాష్ట్రాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగి ఘర్షణ వాతావరణం నెలకొనే పరిస్థితి ఉన్నందున సైబర్ క్రైమ్,పోలీసు అధికారులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న మా అధినేత పవన్ కళ్యాణ్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమాధానం చెప్పలేక తమ తప్పులను కప్పిపుచ్చుకుంటూ,వ్యక్తిగత విమర్శల దాడి చేస్తూ,చేయిస్తూ దిగజారుడు,నీచ సంస్కృతి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.వైఎస్సార్ సీపీ నాయకులు తమ వైఖరి మార్చుకోకపోతే తెలంగాణ జనసైనికుల,వీర మహిళల కోపావేశాలను రుచి చూడాల్సి ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు వంగ మధు, ఒర్సు రాజేందర్, షేక్ హుస్సేన్ పాషా, ఎలబోయిన డేవిడ్, బొబ్బ పృధ్వీరాజ్, మాదారపు కృష్ణ, అందే రంజిత్, బొగ్గుల రవీందర్, కట్ల రమేష్, దేశిని సందీప్, మైల సునీల్ పాల్గొన్నారు.

## మేరు సంఘం మండల కమిటీ ఎన్నిక



**నెక్కొండ, జులై 10, ప్రభాతవార్త**

మండల మేరు సంఘాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా అడుహాక్ కమిటీ కన్వీనర్ తాళ్ల సంపత్‌కుమార్ సూచనల మేరకు సోమవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కీర్తి వెంకటేశ్వర్లు, మేరు ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ గణేష్, కోశాధికారి గూడూరు సాంబమూర్తి, ఉపాధ్యక్షులుగా సంగ లక్ష్మణ్, తాళ్ల సంతోష్, పెండ్యాల పెరుమాండ్ల స్వామి, పెండ్యాల సత్యం, సంగ వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా కీర్తి సురేష్, గట్ల రమేష్, గట్ల వెంకటేశ్వర్లు, సోమ విజయ్, కుమార్, పెండ్యాల కుమారస్వామి, నిర్వాహక కార్యదర్శులుగా పెండ్యాల సదానందం, పెండ్యాల నర్సింహస్వామి, సంగ సారయ్య, కీర్తి నాగరాజు, కీర్తి యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు పొడిశెట్టి సత్యం, పెండ్యాల శ్రీనివాస్, పెండ్యాల అరుణ, రామగిరి సతీష్, కీర్తి రవిచంద్ర, గట్ల రాము, గట్ల వరుణన, సంగ రాజేష్, సోమ నర్సింహస్వామి, గట్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# బ్లాక్ డే సందర్భంగా భారీ ర్యాలీ కలెక్టరేట్ ముందు ధర్నా

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్‌కి వినతి పత్రం**

**-అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

**-ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి అంగన్వాడిలను పర్మినెంట్ చేయాలి**

**-సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని చెల్లించాలి**

**-దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి**

మంచిర్యాల, ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా బ్లాక్ డే పిలుపులో భాగంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుంచి నస్పూర్ నూతన కలెక్టరేట్ కార్యాలయం వరకు నల్ల చీరలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా బడ్జెట్‌ను తక్కువ కేటాయిస్తూ మరోపక్క ఐసిడిఎస్ స్కీంను ప్రైవేటీకరణ చేసే దిశగా దేశంలో జాతీయ నూతన విద్యా విధానం తీసుకొచ్చి పూర్తిగా ఐసిడిఎస్ వ్యవస్థను



ప్రభుత్వం తన బాధ్యత నుండి పక్కన పెట్టే దిశగా ఆలోచన చేస్తుంది. ఈ రోజు అంగాన్వాడి కేంద్రాలు ఉన్నాయి అంటే గ్రామాల్లో, మారు మూల ప్రాంతాల్లో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పోష్టికాహారం అందించే దిశగా అంగ న్వాడీ ఐసిడిఎస్ వ్యవస్థ పనిచేస్తుంది. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలు ప్రజలకు అందు బాటులో ఉంచడానికి నిరంతరం కష్టపడుతూ శ్రమిస్తూన్న అంగన్వాడి ఉద్యోగుల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు నశించాలి, వెంటనే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు ఐదు లక్షలు, ఆయాలకు మూడు లక్షలు ఇవ్వాలి, జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలి. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి. నేడు దేశంలో పెరుగుతున్న ధరలు అనుగుణంగా అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం లేదు, ఉద్యోగ భద్రత లేదు, అంగన్వాడీ ఉద్యోగులు అంటే మనుషులు కాదా... మాకు కుటుంబాలు ఉండవా.. ఈ ప్రభుత్వాలకు మా బాధలు కనిపించట్లేదా అని మేము ప్రశ్నిస్తున్నాం... ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అంగన్వాడి ఉద్యోగుల పైన ఐసిడిఎస్ వ్యవస్థ పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానలు మార్చుకోకపోతే అంగన్వాడి ఉద్యోగుల పోరాటం మరింత ఉధృతం చేస్తామని ప్రభు త్వాలను హెచ్చరిస్తున్నాం ఎనగందుల భానుమతి అంగన్వాడి టీచర్, హెల్పర్స్ యేనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రభుత్వం



ప్రవేశపెట్టిన ప్రతి పథకాలు ఈ రోజు అంగన్వాడీ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలి. బిఎల్ఓ డ్యూటీలో నుంచి అంగన్వాడీల మిన హాయించాలి. డబుల్ బెడ్ రూంలు, గృహలక్ష్మీ పథకం, ఇతర అన్ని సౌకర్యాలు వసతులు కల్పించాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా కోశాధికారి సువర్ణ, మహేశ్వరి, చంద్రకళ, అనురాధ, సత్యవతి, విజయలక్ష్మీ, రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**-వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు**

**-ఈ నెల 12 విద్యా సంస్థల బంద్ పిలుపు**

నస్పూర్, ప్రభాతవార్త




విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘ్రాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్, సన్నీ గౌడ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే మంజూరు చేయాలని, ప్రభుత్వ కళశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 12 నిర్వహించ తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. మంచిర్యాల పట్టణంలోని పాత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ఎస్సీ బాలికల హాస్టల్‌కు కేటాయించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను తక్షణమే నియమించాలని, రాష్ట్రంలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలో బోధన, బోధనేతర ఖాళీలను తక్షనమే భర్తీ చేయాలన్నారు. ఇష్టారీతిన వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల పై విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న విద్యా సంస్థల భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అభినవ్, సికిందర్, సత్యనారాయణ, రాకేష్, సిద్దార్ద్, సుమన్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఖానాపూర్ నాయకురాలు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ నియోజకవర్గ నాయకురాలు, పెంబి జడ్పిటిసి జానుభాయి రమేష్(లోకల్) సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కష్టపడాలని సూచించారు. అంతకుముందు ఈటలను కూడా కలిసి శాలువతో సత్కరించారు. ఇటీవల ఖానాపూర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని సూచించారన్నారు. వారితోపాటు ప్రేమెందర్‌రెడ్డి, అఖిల్, తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రికి వీల్‌చైర్లు అందజేసిన జాన్సన్ నాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయార్థం తనవంతు సహాయంగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు భుక్యా జాన్సన్ నాయక్ సోమవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వీల్ చైర్లు దాతగా ఆసుపత్రి సూపరిండెంట్ వంశీకి అందజేశారు. వీల్ చైర్స్‌ను అందించిన జాన్సన్ నాయక్‌ను ఆసుపత్రి సిబ్బంది, అక్కడ ఉన్న ప్రజలు జాన్సన్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారివెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## జిల్లా పూర్తి సమాచారంతో గణాంక దర్శిని రూపకల్పన

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా సంబంధించిన పూర్తి సమాచారంతో గణాంక దర్శిని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గణాంక దర్శిని(2021-22) పుస్తకాన్ని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి వేణు, ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి బి.శేఆద్రితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్ల కలెక్టర్ మాట్లాడుతూ గణంక దర్శిని ఆధారంగా జిల్లాలోని సమాచారాన్ని సమగ్రగంగా ప్రతి ప్రభుత్వ శాఖ నుండి సేకరించి రూపొందించడం జరిగిందని, జిల్లాకు సంబంధించిన పూర్తి సమాచారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చించోలిలోని జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

చించోలి ఎక్స్ రోడ్డు నిర్మల్‌లోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బి.హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి అవకాశాలు మెండుగా ఉండే విధంగా బిఎ, బికామ్, బిఎస్సీ ఎంపిసిఎస్‌లలో ఆధునీకరించిన సమ్మిళిత కంప్యూటర్ కోర్సులను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు మూడు జతల యూనిఫాం ట్రాక్‌సూట్, షూస్, నోట్‌బుక్స్, పెన్స్, పాఠ్యపుస్తకాలు, బెడ్‌షీట్స్, కాస్మోటిక్ చార్జీలు పరీక్ష ఫీజుల చెల్లింపు, మంచి భోజన వసతి, ఇవన్నీ ఉచితంగా సమకూరుస్తామని తెలియజేశారు. అలాగే ఉపాధి అవకాశాల కల్పన కొరకు తగిన శిక్షణ ఇప్పించి సాఫ్ట్‌వేర్ సంస్థలచే ఉద్యోగ అవకాశాల కల్పన కొరకు తగిన ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు. ఈ దరఖాస్తులు సోఫీనగర్‌లోని మహాత్మాజ్యోతిబాపూలే డిసివో ఆఫీసుల అందజేయాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ 8317549426, 7993456616 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## ఉన్నతాధికారులను కలిసిన ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ సోమవారం హైదరాబాద్‌లోని ఉన్నతాధికారులను కలిసి నియోజకవర్గస్థాయిలోని పలు వివాహ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ కడెం మండలం లోని గంగాపూర్, పెంబి మండలం పసుపుల బ్రిడ్జి నిర్మాణాల పనులు తొందరగా చేయాలని అధి కారులకు ఎమ్మెల్యే సూచించారు. ట్రైబల్ వెల్ఫేర్ నుంచి మంజూరైన రోడ్డులను నిర్మాణం పను లను తొంద రగా చేప ట్టాలని కమీషనర్ గారికి కోరారు.

